# ఫలించిన కోరిక

"ఎంత అవమానం ... ఎంత అవమానం,

మనవాడికి తన పనేదో తాను చేసుకొని పోదాం యితర విషయాల్లో జోక్య మెందుకని గాకుండా, అన్నీ నెత్తి వేసుకొని, పెద్ద సి. ఐ. డి. ఆఫీసరై పోతాననుకొని, పెద్ద బండ పైన వేసుకొన్నాడు వెధవ. సస్పెండు చేశారనే సిగ్గులేకుండా పూరం తాయే ముఖంలో తిరుగుతున్నాడో" నని ముకుందరావు తన భార్యతో యేకరువు పెడ్తూంటే, గదిలో కూర్చొని వింటూన్న మధుమూర్తికి పట్టరాని వుక్రోషం కలిగి బయటికొచ్చి, "నాన్నా! మీరు పొరబడుతున్నారు. నా తప్పేమీ లేదు. రేపు విచారణలో తేలిపోతుందిగా. మీరేగా నాన్న, పోలీసు శాఖలో ఏదో వొరుగుతుందని అంగుళో చేరమని ప్రోత్సహించింది. విచారణలో నా పక్షం కాకపోతే మీ చెంతనుండి వెళ్ళిపోతాను. మీ కవమానం కలుగనీయ" నని వచ్చే దుఃఖాన్ని యెలాగో ఆపుకొని, యింటి నుండి చకచకా బయటికొచ్చేశాడు.

ఇంటి నుంచి సరాసరి పార్కు కొచ్చి ఓ మూల బెంచీలో కూర్చొన్నాడు. రేడియో సిలోన్‌లో లతా మంగేష్కర్ రికార్డు వీనుల విందుగా వినవస్తుంటే, మధుమూర్తి కది కర్ణకఠోరంగా వుంది.

"నా జాతక లక్షణమో, ప్రారబ్ధమో గాని నేను మంచికి పోదామన్నా ప్రతిదానికీ చెడు యెదురౌతూంది. అడుగడుక్కీ నా




ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

మీద అనుమానమే. నాకీ జన్మలో బాగుపడే రోజులు భగవానుడు కలుగజేయడా?" అని విసుక్కున్నాడు మనస్సులో మధుమూర్తి. అతని స్మృతిపథంలో తనకు తెలిసి కష్టాలు ప్రారంభమైన ఘట్టాలు మెలగసాగాయ్.

* * *

మధుమూర్తి ఇంటర్ తప్పాడు. వాయిదాల పద్ధతిని సెప్టెంబరూ, మరో మార్చి పరీక్షల కెళ్ళాడు. చివరి కెలాగో యింటర్ గట్టుదాటాడు.

అదేమిటో మాంచి శరీరధాటీ వుంటే చదువబ్బదు. చదవబ్బని సూచనలుంటే యేపుగా పెరిగే లక్షణాలుంటాయి! అక్షరాలా మధుమూర్తి విషయంలో యిది నిజమైంది. పద్దెనిమిదేండ్లకే అయిదడుగులా, అటున్నరంగుళాల పొడవూ, ఆ పొడుక్కి తగ్గ విగ్రహపుష్టి, వెడల్పై ముందుకుబొచ్చిన ఛాతీ, ముంగురు జుత్తుతో గూడిన ముఖ వర్చస్సులున్నాయి మధుమూర్తికి.

ముకుందరావు, మధుమూర్తిని బి. ఏ.

## "కాశీరాజు"

దాకా చదివించి, ఐ. పి. ఎస్. పరీక్షకు కట్టించాలనీ, లేదా తుదకు సబ్ యిన్‌స్పెక్టర్ సెలక్షన్ కన్నా పంపుదామని వువ్విళ్ళూరుతున్నాడు. కానీ, ఆశ నిరాశయింది. మధుమూర్తి ఇంటర్ పూర్తిచేశాక, కాలేజీ కెళ్ళి బి. య్యే చదవనంటే, చదవనని పట్టుబట్టాడు. గారాబం చేసిన తండ్రికి, మధుమూర్తిది మూర్ఖపు పట్టని తెలుసు. ఎవరి మీదైతే ఆశలు పెట్టుకొని, అతని వుజ్జ్వల భవిష్యత్తుకై యెదురుచూస్తున్నాడో అట్టి మధుమూర్తి ఎదురుతిరిగాడు. ముకుందరావుకు విసుగుపుట్టింది. వాడివాడి కర్మకొద్దీ పోతారని తన ఆశాజ్యోతి నార్పేసుకొన్నాడు. ఇహ మధుమూర్తి మొదటే నాన్న అదుపాజ్ఞలకు బద్ధుడు కాక అల్లారుముద్దుగా వుంటున్నాడాయె. ఆయన చివరింపుతో యిప్పుడు మరీ స్వేచ్ఛాజీవయ్యాడు.

వేళ కింటికివచ్చి, భోజనంచేయడం, స్నేహితులతో తెగతిరగడం, పత్రికలు చదువుతూండడం అతని దినచర్యలయ్యాయి.

మధుమూర్తికి డిటెక్టివ కథలంటే, పత్రికలంటే మహామోజు. ఆ కథల్నీ, నవలలను చదువుతూంటే డిటెక్టివ్‌లు వాలి, పరశురామ్. అశ్వద్ధామ, రంగధామ్, దేవదాస్ జయరాం—వీళ్ళలాగ తనెంగు కావ ధూడదనే ఆతురత పెల్లుబుకుతూండేది. కాని మధుమూర్తికి బాగా తెలుసు. ఇప్పుడు అసంఖ్యాకంగా వెలువడే డిటెక్టివ్ నవలల్లో, కథలలో తారసపడే అపరాధ పరిశోధకులు నామమాత్రులేననీ, మనదేశంలో ప్రైవేట్ డిటెక్టివులు లేరనీ, ప్రభుత్వ పక్షంలో మాత్రమే 'సి ఐ.డి.' శాఖ వుందని.

నాన్నగారి మాటలువిని "బియ్యేలో చేరక పోయానే, బియ్యే పాసై సబ్ యిన్‌స్పెక్టర్ సెలక్షన్‌కు ప్రయత్నం చెయ్యకపోయానే," అని అనుకొనేవాడు.

ఆరోజు రీడింగ్ రూమ్‌లో "హిందూ" పేపర్ చుట్టూరా తన స్నేహిత బృందమంతా గుమిగూడివున్నారు. గుంపులోనుంచి యివతలికొచ్చే, రామారావుని "ఏమిటోయ్! ఆ పేపర్లోని విశేషాలు. అంత ఆసక్తిగా చూస్తున్నా"రని అడిగాడు మధుమూర్తి.

అన్నట్లు మధూ "నీకు బలే ఛాన్సోయ్ బాయ్. సర్వీస్ కమీషన్ పరీక్షా ప్రకటన నివ్వూ కట్టు. పోలీసుశాఖనుకోరుకో. మీ నాన్నగారి కోరిక ప్రకారం ఎస్. ఐ. అయ్యేందుకు అవకాశముంటుంది. గుమాస్తాలకుకూడా డిపార్టుమెంటు సెలక్షనుంటుంది, తెలుసా?" అన్నాడు రామారావు.

"మన మేమీ పట్టభద్రులం కాము."

"ఒరి దద్దమ్మా నీకు ఆ డిటెక్టివ్ నవలా ప్రపంచం తప్పితే లోకజ్ఞానం శూన్యం. బియ్యేకి ప్రైవేటుగా కట్టి చదవవొచ్చు, సర్వీసు మూడేండ్లుంటే ఆలాగా అనుభవం, డిపార్టుమెంటువాళ్ళతో పొందిన పరిచయం వల్ల సెలక్షన్ సంపాయించడం సులభంరా" బదులిచ్చాడు రామారావు.

"నీ సలహాకు థాంక్స్‌రా" అని చెపుతూ ఇంటికొచ్చేశాడు మధుమూర్తి.

మరునటిరోజే సర్వీసుకమీషన్ ఆఫీసుకు దరఖాస్తుఫారం, ఇతరవివరాలు పంపమని కోరుతూ రాసేశాడు.

మధుమూర్తి తండ్రిని పరీక్ష రుసుంకోసం పదిరూపాయ లడిగాడు, పోలీసు డిపార్టుమెంటును కోరుకుంటానని, అక్కడ ఎస్.ఐ. అయ్యేందుకున్న అవకాశాలను వివరిస్తూ.

కొడుకు ప్రయోజకు డవుతాడని, పోలీస్ ఉద్యోగం పొందుతాడని పొంగిపోయి, వెంటనే పదిరూపాయ లిచ్చాడు ముకుందరావు. ఇదగాక మరునాడు "హిందూస్తాన్ ఇయర్ బుక్కు"కొనుక్కొట్టి, తన స్నేహితుని

సలహామీద తెచ్చిచ్చాడు మధుమూర్తికి.

స్వతహాగా తెలివితేటలున్న మధుమూర్తికి పోలీస్ డిపార్టుమెంటులో గుమాస్తాగా అనుకున్నట్లే సెలక్షనొచ్చింది. ఊళ్ళో జిల్లా పోలీసు ఆఫీసులోనే ఉద్యోగమవటం తండ్రీ కొడుకులిద్దరికీ పరమానందమైంది.

ప్రారంభంలో పోలీస్ సిబ్బంది ప్రయాణపు బత్తా బిల్లులు తనిఖీచేసి, మంజూరు చేయాల్సిన స్థానంలో మధుమూర్తిని వేశారు. మధుమూర్తి నిబంధనల్ని ఆమూలాగ్రంగా ఆకళింపుచేసుకొని, బీద కానిస్టేబుల్స్ తాలూకు బిల్లుల్ని ఎప్పటికప్పుడే ప్యాసు చేస్తూ, వారి మన్ననల్ని పొందుతున్నాడు. చురుకుదనంతో, జాగుచేయకుండా బిల్లులను మంజూరు చేయటంవల్ల పోలీస్ ఇన్‌స్పెక్టర్లు మొదలు కానిస్టేబిల్సువరకు మధుమూర్తిపై మెండైన అభిమానం ఏర్పడింది. ఆఫీసుపని మీద వచ్చిన ఎస్. ఐ. లు, పోలీసులూ మధుమూర్తి దగ్గరకొచ్చి ఆప్యాయతతో నమస్కరించి వెళ్ళుతూండేవారు. దీనికి తోడు మేధావని డిపార్టుమెంటులో పేరు గడించిన ఆఫీసు మేనేజర్ కమలాకరరావు ప్రోత్సాహం మధుమూర్తి పనితనాన్ని ద్విగుణీకృతం చేసింది.

మూడు సంవత్సరాలు కాల గర్భంలో లీనమయ్యాయి. కాల గమనాన్ని కనిపెట్టిన మధుమూర్తి యీలోగా డిపార్టుమెంటు పరీక్షలలో కృతార్థుడై ప్రథమ శ్రేణి గుమాస్తా అయ్యాడు. బి. య్యే. పరీక్షకు ప్రైవేటుగా కూర్చోబోతున్నాడు.

మేనేజర్ కమలాకరరావుకు బందరు బదిలీ అయింది. అతను వెళ్ళిపోతూ, మధుమూర్తి ప్రతిభనుబట్టి, పోలీసు సిబ్బందిపై క్రమశిక్షణలు, వాటిపై అపీళ్ళను చూచే స్థానంలో మధుమూర్తిని వేయించాడు. తన తీరిక సమయాల్లో మేనేజర్ అభిమానంతో అన్ని సీట్లలోని పనుల్ని గ్రహించుకొని, అనుభవం గడించిన మధుమూర్తికి కొత్తపని అంత కష్టమనిపించలేదు. క్రమశిక్షణల కాగితాలను నిశితంగా పరిశీలించి, న్యాయబద్ధమూ, నిష్పాక్షికమైన నిర్ణయాలను రాసేవాడు. జిల్లా పోలీసు అధికారికూడ వీనిని గ్రహించి, మధుమూర్తి రాసిందే వేదవాక్కుగా తీసుకొని క్రమశిక్షణల కేసుల్ని సులభంగా పరిష్కరించేవాడు.

కమలాకరరావు స్థానంలో నారాయణశర్మ మేనేజర్‌గా వచ్చాడు. అతడు ఆఫీసు సిబ్బందిలోని, ప్రతి గుమాస్తా పనితనాన్ని, ఆఫీసర్ దృష్టిలో వారి వారి స్థానాల్ని క్షుణ్ణంగా పరిశీలించాడు. మధుమూర్తి పేరు ఆఫీసులో అందరినోటా వినాడు. ముఖ్యంగా డి. ఎస్. పి. అన్ని విషయాలలో మధుమూర్తి సలహాల్ని తీసుకోవడం, ఆఫీసుకంతటికి సిబ్బందిపై అధి



"గురో! ఈవాళ ఎంచేతో చెయ్యి కాస్త వణుకుతోంది. తమరే ముట్టించుకోరాదూ బీడీ"

కారిగా తన తాహతులు గుర్తించి, తగు ప్రాధాన్యం యివ్వక పోవడం నారాయణశర్మకు కన్ను కుట్టినట్లయింది.

నారాయణశర్మ నివురు గప్పిన నిప్పు. తన అడుగు జాడలలో నడిచి, తను చెప్పినట్లు విని, తనని 'మేనేజర్', 'మేనేజర్', అని స్తోత్రం వల్లించే గుమాస్తాలు పనిచేయక పోయినా, వారు మంచి పనివాళ్ళని అధికార్ల చేత మెప్పించే మెదడుంది. నందిని, పందిగా మార్చగల మొనగాడు. డిపార్టుమెంటులో ఢక్కా మొక్కీలు తిని, పాతిక సంవత్సరాల సర్వీసులో యెన్ని అవకతవకలు చేసినా తన చాకచక్యం వల్ల ఆఫీసర్లను బుట్టలో వేసుకొని పేరు ప్రఖ్యాతులు పొంది, పైకొచ్చిన పనివాడు. ఈ "శర్మ" అని పిలువబడే, నారాయణశర్మ చేతిలో చిక్కాడు మధుమూర్తి. ఆనాటినుండి శనిదశ ప్రారంభమైంది మధుమూర్తికి.

శర్మ ఆఫీసులోని పెర్సనల్ అసిస్టెంట్ వెంకట్రామయ్యను కూడా తనవైపుకు తిప్పుకున్నాడు.

వెంకట్రామయ్య వృద్ధుడు. మద్రాసు రాష్ట్రపు ప్రధాన పోలీసు ఆఫీసులో గుమాస్తాగా చేరి, ఆఫీసర్లను తన కల్లాకపటాలతో మెప్పించి, పైకొచ్చి, ఇప్పుడు గజెటెడ్ ఆఫీసరై కూర్చున్నాడు. పేరుకు తగ్గట్లు శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామివారి భక్తుడుగా తన మేజామీద ఓ ప్రక్కన భగవద్గీత పుస్తకమెప్పుడూ వుంచుకుంటాడు. ఫైళ్లు లేని సమయాలల్లో గీతా పారాయణం చేస్తూ వుంటాడు. ఆ పారాయణ చిత్తశుద్ధితో చేసాడో లేక నటనో గీతోపదేశం చేసిన ఆ శ్రీకృష్ణ పరమాత్మునికే తెలియాలి. రాష్ట్ర ప్రధాన ఆఫీసులో పని చేశాననే గర్వం యితనిలో తొణికిస లాడుతూ వుంటుంది. ఆఫీసులో సూపర్నెంట్లు సుబ్బారాయుడు, రంగనాథం, గుమాస్తా సుబ్బయ్య మాత్రమే ఇతనికి నమ్మినబంట్లు. వీరుకూడ తమ కపట నమ్మకాల్ని పెంపొంద చేసుకునేందుకు అహర్నిశలు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి వెంకట్రామయ్య కూడా మేనేజర్ శర్మ


## మీకు చాలా ఉపయోగం

పటిక వేడిచేసి తేలు కుట్టిన చోట అంటించితే వెంటనే బాధపోతుంది. నిత్య జీవితాని కుపయోగించే, యిలాంటి **200** అద్భుత రహస్యాలు 'చేతిపనులు' పుస్తకంలో ఉన్నాయి. అతి చౌకగా, మంచి బలానికి, పిప్పిసంటిపోటుకి, మొటిమలకు, మూలశంఖకు, శరీరనొప్పులకు, నరాల బలహీనతకు, గుండెబలానికి, వాతాన్ని గొట్టేవి, ఇలాంటి వెన్నో సులువుగా స్వంతంగా చేసుకొనే పద్ధతులందున్నాయి. ఇంకా అత్తర్లు, తలనూనెలు, సబ్బు, స్నో, టూత్‌పేస్టు, పౌడర్లు మొదలయినవన్నీ చేసే పద్ధతులున్నాయి. 'చేతిపనులు' ఉపయోగమైనదిగా ఉన్నదని 3-8-52 న ఆంధ్రప్రభ వ్రాసింది. వెల రూ. **3-50** పోస్టు ఖర్చు ఉచితం. ఇదిక్రిందిచోటే దొరుకును. మూర్తి & వినాయకం, 88, పీటర్సు రోడ్డు, మద్రాసు-14కు వ్రాస్తే వి. పి. పోస్టులో వెంటనే మీకు కూడా ఒకపుస్తకం పంపబడును.

SWASTIK



"భీతహరిణేక్షణ"
చిత్రకారుడు : రావాడకృష్ణ

# ★ ఫలించిన కోరిక ★

ధాటికి తట్టుకోలేక దాసోహమన్నాడు.

మధుమూర్తికి తనసీట్లో పరిశీలించాల్సిన కాగితాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి కాబట్టి అందరి గుమాస్తాలతోబాటు ఆఫీసునుండి సాయంకాలం మేనేజర్‌తో పార్కుకు వెళ్ళక, సుమారు యేడున్నర గంటలవరకూ ఆఫీసులో పని చేస్తూ, తిన్నగా ఇంటికి వెళ్ళిపోతున్నాడు మధుమూర్తి. మధుమూర్తి ప్రవర్తనను శర్మ వేరువిధంగా తలచాడు. ఆంతరంగిక క్రోధాగ్ని ఎక్కువైంది శర్మకు.

శర్మ మధుమూర్తిని చేరదీసి మంచి మాటలతో అభిమానపాత్రం చేసుకొన్నాడు. కపట మెరుగని మధుమూర్తి శర్మమాట ప్రకారం ఒక కేసులో న్యాయవిరుద్ధంగా వుండే తీర్పును సూచించాడు. ఇదే సమయమని మేనేజర్ వెళ్ళి డి. ఎస్. పి. తో యీ కేసులో మధుమూర్తి సబ్‌యిన్‌స్పెక్టర్ దగ్గర లంచం తీసుకొన్నాడని చెప్పాడు. మధుమూర్తి నడత నెరిగిన డి. ఎస్. పి. క్షణమాలోచించి "మేనేజర్! మీరు వట్టి మాటలు చెప్పి. ఫిర్యాదు చేస్తే సరిపోదు కొంత బుజువు చూపాలి. సాక్ష్యాధారాలుంటేనేగా... మీకు తెలియందేముంది," అన్నాడు కచ్చితంగా.

"వ్యవహారం బెడిసికొట్టిందే" నని మనస్సులో అనుకుని "అలాగే సార్ కనిపెట్టి మీకు పట్టిస్తా"నని సెలవు పుచ్చుకొని తిరిగొచ్చేశాడు శర్మ.

శర్మ వెళ్ళిపోగానే డి. ఎస్. పి. ఒక కానిస్టేబిల్ని పిల్చి, మధుమూర్తిని రహస్యంగా పిలుచుకొని రావలసిందని పురమాయించాడు.

మధుమూర్తి రాగానే డి. ఎస్. పీకి నమ్రంగా నమస్కరించాడు.

డి. ఎస్. పి. మధుమూర్తికేసి చూసి "మిస్టర్ మధూ కుమార్ కేసులో మీకలం తప్పుదారిపట్టిందే. ఈకేసులో స్పెషల్ బ్రాంచి సి. ఐ. డీలు పట్టుదలతో వున్నారనేమాట మరచిపోకు. కుమార్‌తో నీవు చేతులు కలిపినట్లు తెలుస్తూంది. కొంచెం జాగ్రత్తగా మసులుకో" అని హెచ్చరించాడు.

ఈమాటలు వింటూంటే మధుమూర్తికి రక్తం పొంగింది. ధైర్యం తెచ్చుకొని, డి. ఎస్. పి. తో తన చనువును పురస్కరించుకొని, "మీకు నాసంగతి తెలుసు కదండి. నిజమే కుమార్ కేసులో మొన్నటి నోట్ అతనికి అనుకూలంగా వ్రాసినమాట వాస్తవమేనండి. మేనేజర్ గారి ప్రోత్సాహంతో వ్రాశాను కుమార్‌ను నేను నిజంగా యెరగనండి. ఇక మీదట జాగ్రత్తగా వుంటానండి" అని బదులిచ్చాడు.

డి. ఎస్. పి. యీ విషయంలో యెక్కువగా మధుమూర్తిని మందలించి నిరుత్సాహపరచకూడదనుకొని, "ఇక వెళ్ళు మధూ" అన్నాడు.

"సెలవు సార్" అంటూ వచ్చేశాడు మధుమూర్తి.

మధుమూర్తి మరుసటిరోజునుండి మేనేజర్‌తో ముభావంగా వుంటున్నాడు. కొన్ని కేసుల ఫైళ్ళను, మేనేజర్ అడిగితే, ధైర్యంతో "యిప్పుడే డి. ఎస్. పి. గారు కబురుపెడితే వాటిని పంపాను సార్" అని సమాధానం చెపుతున్నాడు.

శర్మకు మధుమూర్తిని లొంగదీసే దెలాగని శంకపట్టుకొంది. వెంటనే కుయుక్తొకటి, టక్కున ఆలోచనకొచ్చింది. తాత్కాలికంగా వుద్యోగంనుంచి తప్పింపబడిన సబ్‌యిన్‌స్పెక్టర్ కుమార్‌కు, రహస్యంగా తనని కలుసుకోమని ఒక వుత్తరం రాసేడు. శర్మగారి కబురందగానే, కోకిలాగ వాలేడు కుమార్. అతనికి రహస్యబోధనలేవో చేశాడు శర్మ. "అలాగే. సాయంత్రం చేస్తానండి" అని చెప్పి, వెళ్ళిపోయాడు కుమార్.

'ఆనందభవన్'లో కాఫీ త్రాగి, బిల్లు

తీసుకొని లేచి యిలా చూశాడు మధుమూర్తి. ఆఫీసు పి. యే. గారు, మేనేజర్ గారు హోటల్ కేఫ్ బల్ల దగ్గరనుండి తనని చూచి, వెంటనే బయటున్న, జీపులో యెక్కి క్షణంలో వెళ్ళిపోయారు. అలా తలెత్తి చూచేటప్పటికి యెదురుగా ఆజానుబాహుడైన, మఫ్టీలో వున్న సబ్ యిన్స్పెక్టరులా వున్న వ్యక్తిని చూశాడు. మధు మస్తిష్కంలో ఆలోచన యేదో మెరిసింది. మేనేజర్ ఆడిన నాటకం అర్థమైంది. ఎగుటి వ్యక్తివెంబడి క్యాష్ కౌంటర్ కు దారి తీశాడు మధు. బిల్లు చెల్లించేటప్పుడు ఆ వ్యక్తి మోచేతి అడుగుభాగంలో పచ్చపొడుపుతో 'కుమార్' అని అగుపించింది. మధుమూర్తి హుషారువా ఆలోచించి మేనేజరు తంత్రాన్ని గ్రహించాడు. రైల్వేస్టేషనకు వెళ్ళే కుమార్ ను అతనికి తెలియకుండా వెంబడించాడు. కానీ, స్టేషన్ కు వెళ్ళినవెంటనే రైలురావడం, కుమార్ బండెక్కి వెళ్ళిపోవడం జరిగింది. నిరాశతో తిరిగొచ్చేశాడు మధుమూర్తి.

మరుసటిరోజు మధుమూర్తి తనని తాత్కాలికంగా పనిలోనుంచి తొలగించినట్లు జారీచేయబడిన వుత్తరువును చూచి నిర్విణ్ణుడయ్యాడు. అందులో మధుమూర్తి, కుమార్ తాలూకు కేసు ఫైల్లోనుంచి ఒక ముఖ్యమైన కాగితాన్ని తొలగించినట్లు అభియోగం సూచింపబడింది. దీని కాధారంగా కుమార్ నూ, మధుమూర్తిని రైల్వే స్టేషన్ లో చూశానని సి. ఐ. డి. పోలీసు సాక్ష్యం పేర్కొనబడింది. ఏమాత్రం కలవరపడక "దేవుడున్నా" డనుకున్నాడు మధుమూర్తి.

నాల్గోరోజు విచారణ. విచారణకర్తగా విజయవాడ రేంజీ డిప్యూటీ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ వచ్చాడు. ఉదయం శర్మ డాక్ బంగళాలో మకాంచేసిన డి. ఇ. జీని సందర్శించాడు. డి. ఎస్. పి. గా వున్నప్పుడు ఆయనొద్ద తాను పనిచేసినప్పటికి, చీవరింపుతో యిప్పుడు మాట్లాడడం శర్మకు హడలెత్తింది. ఇక ఒకగంటలో ప్రారంభం కానున్న విచారణకు కుమార్ యింకా హాజరు కాకపోవడంతో శర్మ మరీ భయపడ్డాడు.

ఆఫీసులో డి. ఇ. జీ. పోలీసు సూపర్నెంటు కూర్చొని మాట్లాడుతుంటే, శర్మ కలుగజేసుకొనివెళ్ళి, తన పూర్వపు చనువును పురస్కరించుకొని, కేసు విచారణకు, మధుమూర్తిని పిలిపించమంటారండీ ?" అని డి. ఇ. జీ. కేసి చూచి వినయంతో అన్నాడు. డి. ఇ. జీ. కి అరకాలిమంట నెత్తికెక్కి, "ఏమిటోయ్, ఆ నక్క వినయాలు! ఇలా యెంతమంది అమాయకులకు అన్యాయం చేశావు. కేసట—విచారణంట. ఇదిగో. తీసుకో. నిన్ను వుద్యోగంనుంచి శాశ్వతంగా తప్పించినట్లు ఆర్డర్" అని గది గోడలదిరేలా గర్జించాడు. శర్మ యీ మాటలు వినగానే అతనిశరీరం కప్పగా కూలిపోయినట్లయింది.

"కుమార్ రైలు దిగేటప్పుడు బూటుజారి క్రిందపడి, స్పృహతప్పి, మైకంలో నిజం చెప్పడం, రైల్వే పోలీసులు ఆ మాటలాధారంగా అతని సూట్ కేసులో వెతికి ఈ శర్మ కుమార్ కు వ్రాసిన వుత్తరం, ఫైల్లోనుంచి పోయిన డాక్యుమెంటు చేజిక్కించుకోవడం జరిగింది. ఆపైన కుమార నిజం వొప్పుకుంటూ పశ్చాత్తాపంతో వ్రాసిన స్టేటుమెంటు మూలంగా పాపం! మధుమూర్తి అమాయకత్వం బయటపడిం"దంటూ శర్మకేసి చూసి "నీమీద క్రిమినల్ చర్యకూడ వుంద"ని ముగించాడు.

భయపడ్తూ వచ్చిన మధుమూర్తి డి. ఐ. జీకి నమస్కరించి అతని దగ్గరికెళ్ళి వణికే చేతుల్తో తీసుకొన్న కాగితాన్ని చదివి, ఆనందంతో మళ్ళీ నమస్కరించాడు. మధుమూర్తిని సబ్ యిన్స్పెక్టరుగా వేసినట్లుగా ఆర్డరది.

కేసు విచారణ–తీర్పునుగూర్చి తెలుసుకొవచ్చిన ముకుందరావు మధుమూర్తిని సబ్ యిన్స్పెక్టరుగా వేశారని వినగానే కొడుకు తాలూకు నిజాయితీని ప్రశంసించలేదుగాని, మనస్సులో "మావాడు సబ్ఇనస్పెక్టరయ్యాడు. నా కోరిక నేటికి ఫలించిం"దనుకొని ఆనందబాష్పాలు రాల్చాడు. ★


మీ ఇంటిని సంగీతముతో కలకలలాడేలా చేయుటకు

తక్కువ ధరలో ఒక సొగసైన **నేషనల్ ఎక్కో** రేడియో



## బ్యాటరీ మోడలు బి-717

అందమైన ఈ నేషనల్-ఎక్కో బ్యాటరీ రేడియో
పెట్టుకొంటే మీ యిల్లు సంగీతముతో
కలకలలాడుతూ ఉంటుంది!

తక్కువ ధరలో దొరకే బ్యాటరీ మోడలు బి-717, రేడియో
ప్రసారములను దివ్యముగా వినిపించును మరియు
ఏళ్లతరబడి చక్కగా పనిచేయును దీనితో ఒక సంవత్సరము
గ్యారంటీ యివ్వబడుతుంది త్వరలోనే మీ దగ్గరలోనున్న
ఏ నేషనల్-ఎక్కో వ్యాపారివద్దనైనా దీనిని పెట్టమని వినండి!

**మోడలు బి-717** 4 వాల్వుల, 3 బ్యాండుల డ్రై బ్యాటరీ సెట్.
బంగారు రంగు తాపడములతో వాల్‌నట్ రంగులో ప్లాస్టిక్
క్యాబినెట్.

రు. 250/- నెట్. స్థానిక పన్నులు అదనము

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి -
అవి 'మాన్‌సూనైజ్' చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లి.

GRA

ఒపేరా హౌస్, బొంబాయి 4 • 3 మదన్ స్ట్రీట్, కలకత్తా 13 • ఫ్రేజర్ రోడ్, పాట్నా • 1/18 మౌంట్ రోడ్, మద్రాను • 36/79 సిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, బెంగుళూరు • జోగ్గియాన్ కాలనీ, చాందినీ చౌక్, ఢిల్లీ • రాష్ట్రపతి రోడ్, సికిందరాబాదు

GRA 7864